క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ అందజేత



కోస్గి: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించే అర్హత పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. 5వ తరగతి విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం చేయుతన్విడం ఎంతో అభినందనీయమని పాఠశాల హెచ్‌ఎం ఇలియాస్ ఈ సందర్భంగా అన్నారు. ఇందులో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీబీ వెంకటేషతోపాటు నాయకులు కోటకొండ రాము, మల్లేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

నూతన ఆసరా పింఛన్ల పంపిణీ



ఊట్కూరు: మండలంలోని పగిడిమారి గ్రామంలో మంగళవారం నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్లను సర్పంచ్ సులోచనమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా 14 పింఛన్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. వాటిని ప్రతి నెలా పోస్టాఫీసు ద్వారా అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాఫర్, గ్రామకార్యదర్శి నాగిరెడ్డి, నాయకులు మురళీధర్ రెడ్డి, విష్ణుగౌడ్, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

కృష్ణా: మండల జర్నలిస్టుల నూతన కమిటీని మంగళవారం శ్రీ క్షీరలింగేశ్వర ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు జీవన్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా గురుప్రసాద్, అధ్యక్షుడిగా జగన్నాథ్, ఉపాధ్యక్షులుగా దేవేంద్రప్ప, నర్సిములు, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌గౌడ్, కోశాధికారిగా కడెచూర్ శివ, సభ్యులుగా సంతోష్, తిమ్మప్ప, సురేష్, రమేష్‌గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ అర్హులైన విలేకరులకు ప్లాట్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ఆవిష్కరణ



మరికల్: మండలంలోని పల్లెగడ్డ గ్రామంలో ఇందూ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన కమిటీ సభ్యులు నాగ్యానాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవద్గీతను చదివి సంప్రదాయాలు, సంస్కృతిక విలువలు తెలుసుకోవాలన్నారు. సర్పంచ్ ఆంజనేయులు వంద గ్రంథాలను అందించారన్నారు. అదేవిధంగా ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో గ్రంథాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ



కృష్ణా: మండలంలోని గొర్రెల కాపరులు తమ జీవులకు ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి వంశీ కృష్ణారెడ్డి సూచించారు. మందులు వేయడం ద్వారా జీవాలను వ్యాధుల బారినుంచి కాపాడుకోవచ్చని వివరించారు. మంగళవారం మండలంలోని మూడుమాల్, మురహార్‌దొడ్డి గ్రామాల్లో గొర్రెలకు, మేకలకు నట్టల మందులు వేశారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది లింగప్ప, గోపాలమిత్ర హన్మంత్‌రావ్, గొర్రెల కాపరులు ఉన్నారు.

విజ్ఞానశాస్త్ర అభివృద్ధితోనే మనుగడ



నారాయణపేటలో..



పేటలో సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



దామరగిద్దలో..



మద్దూర్‌లో..



కోస్గిలో వేడుకలు



ధన్వాడలో..

నారాయణపేట రూరల్ : సైన్స్ డే వేడుకలను మంగళవారం నారాయణపేట జిల్లాలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ లియాకత్‌అలీ సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల, శ్రీహంసవాహిని, బ్రిలియంట్ స్కూల్స్‌తో పాటు మండలంలోని జాజాపూర్, శేర్నపల్లి, బండగొండ, కోటకొండ, కొల్లంపల్లి తదితర ప్రభుత్వ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఎస్ఓ భానుప్రకాష్, సైన్స్ ఫోరం కన్వీనర్ కనకప్ప, పరీక్షల విభాగం అధికారి రాజేంద్రకుమార్, టాస్ కో ఆర్డినేటర్ యాదయ్యశెట్టి, సీఎంఓ శ్రీనివాస్, గంగాధర్, ఉదయభాను, వెంకటయ్య, బాలాజి, అరవింద్, భీమేశ్వరీ, హెచ్‌ఎంలు, సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : పట్టణంలోని శ్రీసాయి హై స్కూల్‌లో విద్యార్థులు ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోస్గి: గుండుమాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాముడు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలకేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో హెచ్‌ఎం జ్యోతి బహుమతులు ప్రదానం చేశారు.

మద్దూరు: మండల కేంద్రంలోని బాష్యం గ్రామర్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ, చంద్రశేఖర్, దీపక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలలో సైన్స్‌డే సందర్భంగా సెమినార్‌ను నిర్వహించారు. శాస్త్రవేతలకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి ప్రదర్శించారు. హెచ్‌ఎంలు రమేష్‌శెట్టి, అఫ్సర్ సుల్తానా, లక్ష్మణ్, హనీఫ్, యూనిస్, మసూద్ పాల్గొన్నారు.

వడ్వాట్‌లో 'కంటివెలుగు'

మాగనూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు రెండవ దశలో భాగంగా మంగళవారం వడ్వాట్‌లో సర్పంచ్ నర్సిములు ఆధ్వర్యంలో శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీటీసీ సుదర్శన్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, బాల్‌రాజు, విద్యాకమిటీ చైర్మన్ శ్రీను, వార్డుమెంబర్ రవి, బసంత్‌రెడ్డి, రాములు, వైద్య సిబ్బంది శిరీష, వేదవతి, రవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అదనపు భవనం ప్రారంభం

ఊట్కూరు: మండలంలోని కొల్లూరు గ్రామంలో గుడ్ షెపర్డ్ స్కూల్ భవనాన్ని మంగళవారం విదేశీయురాలు ఏంజెలా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామంలో అన్ని మౌలిక వసతులతో నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజా సంవృద్ధి, ప్రిన్సిపాల్ విజయసాగర్, కార్యదర్శి రాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుల ఆహ్వానం

మాగనూర్: ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మాగనూర్ ఏఈఓ హరీష్ అన్నారు. మంగళవారం గ్రామంలోని రైతులకు బస్టాండ్ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక ఆయిల్‌పామ్ మొక్క ఖరీదు రూ.193 ఉండగా రైతులు కేవలం రూ. 20 చెల్లిస్తే చాలని తెలిపారు. మిగిలిన రాయితీ మొత్తం ప్రభుత్వం భరిస్తుందని సూచించారు. ఎకరానికి 57 మొక్కలు అవసరం అవుతాయన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీలకు 90శాతం, ఐదు ఎకరాలలోపు ఉన్న ఓసీ రైతులకు 90 శాతం అంతకన్న ఎక్కువగా ఉంటే 80శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ యూనిట్లు ఇస్తుందని అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు చక్రపాణిరెడ్డి, కొండయ్య, గడ్డం వెంకటయ్య, బస్వరాజు, వాకిటి వెంకటయ్య, గోవర్ధన్‌గౌడ్, నర్సిములు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణే ధ్యేయం

నారాయణపేట టౌన్ : ఐసీడీఎస్ సంరక్షణ కోసం, అంగన్‌వాడీ హక్కుల కోసం మార్చి 1, 2, 3 తేదీలలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి, కన్వీనర్ బాల్‌రాం, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, కార్యదర్శి మంజుల పిలుపునిచ్చారు. మొదటి రోజు జిల్లాలోని మక్తల్, నారాయణపేట, మద్దూర్ మూడు ప్రాజెక్టు కేంద్రాలలో నిరసనలు తెలపాలని, మిగిలిన రోజులు 36 గంటల పాట్లు కలెక్టరేట్ దగ్గర వంటావార్పు, రాత్రి బస చేయాలన్నారు.

మక్తల్: అంగన్‌వాడీ టీచర్ల హక్కుల పరిరక్షణే ధ్యేయమని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని సీఐటీయూ మండల కన్వీనర్ గోవింద్‌రాజ్ అన్నారు. మార్చి 1, 2, 3 రోజులలో జరిగే సమ్మెపై ఐసీడీఎస్ అధికారులకు అంగన్‌వాడీ టీచర్లతో కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ నాయకులు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నర్వ: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని తహసీల్దార్ దయాకర్‌రెడ్డి సూచించారు. మంగళవారం పెద్దకడ్మూర్ గ్రామ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పాఠశాలకు తప్పకుండా హాజరై ఉపాధ్యాయులు అందించే బోధనను సద్వినియోగం చేసుకువాలని, తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. హెచ్‌ఎం నర్సిములు, ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్, పీఈటీ నరేష్, తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి సెమినార్‌లో ముశ్రీఫా ఉపాధ్యాయుడు



కోస్గి: జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ విద్యా పరిశోధనా మరియు శిక్షణ సంస్థ సహకారంతో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో మండల పరిధిలోని ముశ్రీఫా జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం పాల్గొన్నారు. హైద్రాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ ఆడిటోరియంలో 'ఆత్మ నిర్మాణ్ భారత్‌లో సైన్స్ పాత్ర' అనే అంశంలో ప్రదర్శన ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఉపాధ్యాయుడు మల్లేశంను అభినందిస్తూ ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

సమ్మెకు తరలిన పంచాయతీ కార్మికులు

నారాయణపేట టౌన్ : హైదరాబాద్‌లో జరిగిన ధర్నాకు నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాలతో పాటు ఆయా మండలాల నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు తరలివెళ్లారు. జిల్లా కన్వీనర్ బాల్‌రాం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జోషి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

ధన్వాడ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశానికి మండల కార్మికులు తరలివెళ్లారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు తీర్చాలని కోరారు. ఇందులో బాలకృష్ణ, నరేష్, భాను ఉన్నారు.

'తెలంగాణలో బీజేపీ జెండా ఎగరేస్తాం'



మాట్లాడుతున్న రతంగపాండురెడ్డి



లేబర్‌కార్డులను అందజేస్తున్న సత్యయాదవ్

నారాయణపేట రూరల్ : తెలంగాణలో కమల వికాసమే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని బీజేపీ ప్రజాసంగ్రామ యాత్ర సహ ఇన్‌చార్జ్ బాలకృష్ణరెడ్డి, రాష్ట్ర నాయకులు రతంగపాండురెడ్డిలు అన్నారు. పార్టీ పటిష్టతకు నిర్వహిస్తున్న శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ మంగళవారం రాత్రి నారాయణపేట మండలం కోటకొండలో జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు సంబంధిదత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకుని రావాలన్నారు. జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు, జిల్లా నాయకులు కెంచె శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మక్తల్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని నేతాజీనగర్‌లో నిర్వహించిన కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ప్రభారి సుభాష్ చందర్‌తో కలిసి పాల్గొన్నారు. తాలుకా ఇన్‌చార్జ్ కర్నిస్వామి,మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు నర్సింహరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

దామరగిద్ద: బీఆర్‌ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పేరు మార్చి పబ్బం గడుపుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యయాదవ్, జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. మంగళవారం అన్నసాగర్, దామరగిద్దల్లో శక్తిసంఘ కార్నర్ సమావేశాలను నిర్వహించారు. లేబర్ కార్డులను అందజేశారు. మండల అధ్యక్షుడు సత్యనారాయణ, శక్తిసంఘ ఇన్‌చార్జ్ మాణిక్, రమేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

ధన్వాడ: రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్ అన్నారు. ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శనివారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మండల ఇన్‌చార్జ్ ఉదయభాను, నర్సన్‌గౌడ్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు చట్టరీత్యా నేరం



అవగాహన కల్పిస్తున్న అధికారులు

నారాయణపేట రూరల్ : రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకుని ఉండాలని పోలీసు అధికారులు అన్నారు. ఎస్పీ ఆదేశాలతో ఆయా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈమేరకు ప్రజలను చైతన్య పరిచారు.

కోస్గి: సమాజంలో మానవులంతా సమానమేనని, కులం, మతం, వర్గం అంటూ అసమానతలు పాటించడం చట్టరీత్యా నేరమవుతుందని తహసీల్దార్ మమత సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని బిజ్జారం గ్రామంలో మండల రెవిన్యూ, పోలీస్ శాఖా సంయుక్త ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ సుభాష్‌రెడ్డి, బుగ్యాసాట్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాగనూర్: వర్కూర్ లో పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సివిల్ రైటర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలకు, యువకులకు, విద్యార్థులకు హక్కుల గురించి వివరించారు. గ్రామాలలో హక్కుల గురించి ఎలాంటి సమస్యలు ఎదురైనా అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తారని అన్నారు. ఆర్ఐ శ్రీశైలం, ఏఎస్ఐలు అంజన్‌రావు, మన్నన్ , కానిస్టేబుల్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సింగారంలో ఆరోగ్యవాహిని సేవలు

నారాయణపేట రూరల్ : మండలంలోని సింగారం గ్రామంలో మంగళవారం ఆరోగ్యవాహిని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సేవలను అందించారు. పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రతి రోజు మొబైల్ టీమ్ రెండు గ్రామాల్లో పర్యటిస్తుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యవాహిని సేవలను అందించేందుకు శేర్నపల్లి గ్రామానికి వెళ్తే అక్కడి సర్పంచ్ పూర్తిగా సహకరించలేదని, క్యాంపును అప్పిరెడ్డిపల్లికి మార్చు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సునీత, డాక్టర్ రేఖ, సాయికుమార్ పాల్గొన్నారు.

2న చలో కలెక్టరేట్

నారాయణపేట టౌన్ : మైనారిటీ కాలనీ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని మార్చి 2న చలో కలెక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ డివిజన్ నాయకులు కాశీనాథ్, మండల కార్యద్శి నర్సింహా, నాయకులు కెంచి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ధర్నాకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాపంథా నాయకులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు అంజి, సాయి, ప్రశాంత్, శివాజీ, మైనార్టీ కాలనీ పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు సాదిక్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



బిజ్వార్‌లో ..



కొత్తపల్లిలో వేడుకలు

నారాయణపేట రూరల్ : మండలంలోని తిర్మలాపూర్ యూపీఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్‌గా నందిని, డీఈఓగా వెంకటేష్, ఎంఈఓగా మధు, హెచ్‌ఎంగా కల్యాణ్‌లు వ్యవహరించగా పలువురు టీచర్లుగా విధులు నిర్వర్తించారు. హెచ్‌ఎం మొల్గాన్ జనార్దన్, టీచర్లు అర్చన, శేఖర్, పద్మ, కరుణాకర్, వినయ్, నవీన్, ప్రియాంక పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా శంకర్, డీఈఓగా మహేశ్వరీ, ఎంఈఓగా లావణ్య, హెచ్‌ఎంగా మహేందర్‌తో పాటు మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా నెరడగం కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉమాదేవి, కమల, లక్ష్మి, ఝాన్సీ, రాజేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్‌గా చందు, డీఈఓగా కావేరి, విద్యాశాఖ మంత్రిగా స్వామి వ్యవహరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటప్ప, ప్రధానోపాధ్యాయులు బస్నేశ్, ఉపాధ్యాయులు నరేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎల్లమ్మ జాతర



పేరపళ్ల ఊరేగింపులో భక్తుల సందడి

నారాయణపేట రూరల్ : గ్రామీణ ప్రజల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మతల్లి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. జిల్లాలోనే అత్యంత ప్రత్యేక కల్గిన లింగంపల్లి గ్రామంలో చివరి మంగళవారం భక్తులతో జన సంద్రంగా మారింది. భక్తులు నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. పేరపళ్ల, జాజాపూర్ గ్రామాల్లో సైతం ఎల్లమ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించారు.

నారాయపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని సింగార్ బేస్ వీధిలో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా ఆఖరి రోజు మంగళవారం పూజారులు అమ్మవారికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, పసుపు, కుంకుమార్చనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు బోనాలు సమర్పించారు. పట్టణ శివారులోని పళ్లబురుజు, కొండారెడ్డిపల్లి చెరువు వద్ద వెలిసిన, జాములమ్మ, ఎల్లమ్మ ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.

సామర్థ్యాల పరిశీలన



నర్వ: ఎఫ్ఎల్ఎన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మార్పులను, విద్యార్థుల సామర్థ్యాలను ఎంఈఓ లక్ష్మీనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లంకాల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. హెచ్‌ఎం శివశంకర్‌ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

'విద్యతోనే లక్ష్యాలు చేరుకుంటాం'

మరికల్: విద్యతోనే జీవిత లక్ష్యాలను చేరుకోగలమని జెడ్పీవైస్ చైర్‌పర్సన్ సురేఖ అన్నారు. మండల కేంద్రంలోని మణికంఠ జూనియర్ కళాశాల్లో చదువుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్థులు.. తల్లిదండ్రులు, అధ్యాపకులు పెట్టుకున్న నమ్మకం వమ్ము చేయకుండా చదవాలని సూచించారు. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కారణం సెల్‌ఫోన్, టీవీలు, సినిమాలు కారణమవుతున్నాయన్నారు. కరస్పాండెంట్ చంద్రకాంత్‌గౌడ్, డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం

ఊట్కూరు: ఊట్కూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయుడు రామకృష్ణ వారి తల్లిదండ్రులు జయశ్రీ, వెంకట్రాములు చేతుల మీదుగా రూ. 25వేల చెక్కును జిల్లా విద్యాధికారి డాక్టర్ లియాకత్ అలీ సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా డీఈఓ లియాకత్ అలీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పాఠశాల అభివృద్ధికి విరాళం ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఎంఈఓ వెంకటయ్య, జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాశ్, ఉపాధ్యాయులు రాములు, వెంకటేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి : కేసు నమోదు

ఊట్కూరు: మండలంలోని తిప్పరాసిపల్లి గ్రామ శివారులో సోమవారం ఎండీ ముజాయిద్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు. ఊట్కూరు గ్రామానికి చెందిన మహ్మద్ ముజాయిద్ నారాయణపేట పట్టణంలో ప్రైవేట్ పనులు చేస్తున్నాడు. రాత్రి 10 గంటల సమయంలో పనులు పూర్తి చేసుకుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెంబడించిన దుండగులు అతడిని బెదిరించి వాహనాన్ని నిలిపి కొట్టారు. ఈ విషయమై మంగళవారం ఉదయం అతడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వివరించారు.